వాట్సాప్ లింక్ క్లిక్ చేయగానే రూ. 80 వేలు గోవిందా!

ధారూర్ మండలంలో సైబర్ కేటుగాళ్ల వల-గొల్లుమంటున్న బాధితులు

ధారూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: ధారూర్ మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామంలో సైబర్ నేరగాళ్లు మరోసారి తమ ప్రతాపం చూపించారు. వాట్సాప్‌లో వచ్చిన ఓ అపరిచిత లింక్‌ను నమ్మి క్లిక్ చేసిన స్థానిక వ్యక్తి తన బ్యాంక్ ఖాతాలో ఉన్న రూ. 80 వేలను కోల్పోయాడు. పోలీసులు ఎంతగా అవగాహన కల్పిస్తున్నా, కేటుగాళ్లు రోజుకో కొత్త పద్ధతిలో అమాయకులను బురిడీ కొట్టిస్తూనే ఉన్నారు. బాధితుడి వివరాల ప్రకారం.. ఇటీవల అతడి వాట్సాప్ నంబర్‌కు ఒక గుర్తుతెలియని లింక్ వచ్చింది. ఆసక్తి కొద్దీ దానిపై క్లిక్ చేయడంతో, క్షణాల వ్యవధిలో అతని బ్యాంక్ ఖాతా నుంచి రూ. 80 వేలు మాయమైనట్లు ఫోన్‌కు సందేశం వచ్చింది. దీంతో కంగుతిన్న బాధితుడు తాను సైబర్ మోసానికి గురైనట్లు గ్రహించి లబోదిబోమన్నాడు. పోలీసులు నిత్యం సోషల్ మీడియా వేదికగా, సదస్సుల ద్వారా సైబర్ భద్రతపై హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం ఆందోళన కలిగిస్తోంది. ఎవరైనా తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింక్‌లను ఓపెన్ చేసినా, అనుమానాస్పద మెసేజ్‌లను నమ్మినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

గ్రెయిన్ అండ్ సీడ్స్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

వికారాబాద్‌లో ఇంటిగ్రేటెడ్ వ్యవసాయ మార్కెట్

వికారాబాద్,ప్రభాతవార్త : వికారాబాద్ వ్యవసాయ మార్కెట్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. పట్టణంలోని న్యూ గాంధీ గంజ్‌లో గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయాన్ని శాసనసభాపతి

బిఆర్ఎస్ హయాంలో పట్టించుకోలేదు

నిధులు తెచ్చి దశలవారీ అభివృద్ధి చేస్తాం

పంట కొనుగోళ్లలో రైతులకు ఇబ్బంది కలిగించకండి

వ్యాపారులకు స్పీకర్ దిశానిర్దేశం

గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వికారాబాద్ వ్యవసాయ మార్కెట్‌ను పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. ప్రస్తుతం మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని అన్నారు. వ్యాపారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పంట కొనుగోలు చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైతుల వద్ద నుంచి పంట కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, వైస్ చైర్మన్ మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, గ్రేన్ అండ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లిపెద్ది ప్రభాకర్ గుప్తా, కార్యదర్శి భానూరి గిరీష్ కుమార్, కోశాధికారి లగిశెట్టి సుమంత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అక్కడ అధికారంలో ఉన్నా..

ఇక్కడ సంతోషంగా లేం!

★అధికారుల పాలనతో విసిగిపోయాం ★యంత్రాంగంతో సమన్వయం చేయండి ★శామీర్‌పేట-300వ డివిజన్ కాంగ్రెస్ నేతల ఆవేదన ★పార్టీ కోసం కష్టపడిన వారికి న్యాయం జరిగేలా చూస్తాం : డిసిసి చీఫ్ భరోసా

శామీర్‌పేట డివిజన్ కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడుతున్న తోటకూర వజ్రేశ్‌యాదవ్,పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితర నేతలు

శామీర్‌పేట, ఆగస్టు 19, ప్రభాతవార్త : పార్టీ అధికారంలో ఉన్నా మేడ్చల్ జిల్లాలో ఉన్న తమకు సంతోషం లేకుండా పోతోందని పలువురు కాగ్రెస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పాలనతో నాయకులు అసంతృప్తిలో ఉన్నా రని పేర్కొన్నారు. పార్టీ స్థానిక నాయకులతో, అధికారులతో సమీక్షలు నిర్వహించటానికి అధినేతలు పూనుకోవాలని కోరారు. శామీర్‌పేట డివిజన్ పరిధిలో పలు సమస్యలు ఉన్నాయని, గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తిచేశారు. అధికారుల పర్యటన సమాచారం పార్టీ నాయకులకు తెలిసేలా చూడాలని సూచించారు. శామీర్‌పేట-300 డివిజన్ అధ్యక్షులు నక్క సందీప్‌గౌడ్ అధ్యక్షతన బుధవారం మండల పరిధిలోని తూంకుంటలో నిర్వహించిన డివిజన్ కాంగ్రెస్ సమావేశంలో పలువురు నేతలు తీవ్ర నైరాశ్యాన్ని వ్యక్తంచేశారు. సమావేశానికి ముఖ్య అథిగా హాజరైన డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పందిస్తూ స్థానిక కాంగ్రెస్ శ్రేణుల ఆవేదనను అర్థం చేసుకున్నానని, పార్టీ కోసం పనిచేసిన నాయకులకు ఏదో రకంగా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు.

కొత్త డివిజన్ కోసం కృషి చేస్తాం

గ్రామాలు, మున్సిపాల్టీలు నగర జిహెచ్ఎంసి, (ఎంఎంసి, సిఎంసి) ల్లో విలీనం కావటంతో డివిజన్ స్థాయిలో ఒకరికే కార్పొరేటర్ స్థానం దక్కిందన్నారు. దీనివలన రాజకీయ నిరుద్యోగం ఏర్పడి తీవ్ర నిరుత్సాహంలో నాయకులు ఉన్నాట్లు స్పష్టం అవుతోందన్నారు. ఈ నేపథ్యంలో శామీర్‌పేటకు మరో మున్సిపల్ కొత్త డివిజన్ వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

శివారులను అభివృద్ధి చేయటానికే విలీనం

నగరంతో సమానంగా శివారు ప్రాంతాలను అభివృద్ధి చేయటానికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను, మున్సిపాల్టీలను నగర మున్సిపల్ పరిధిలో విలీనం చేసిందన్నారు. నగరంతో సమానంగా శివారు ప్రాంతాలను అభివృద్ధి చేయటానికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను, మున్సిపాల్టీలను నగర మున్సిపల్ పరిధిలో విలీనం చేసిందన్నారు.

పార్టీకి అంకితమైన వారికి నష్టం జరగదు

పార్టీ కోసం పనిచేసిన నాయకులకు ఏదో రకంగా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. సుమారు 5వేల కోట్ల రూపాయల వ్యయంతో మేడ్చల్, శామీర్‌పేట, ఘట్‌కేసర్ రోడ్లు అభివృద్ధి చెందుతున్నాయని, సికింద్రాబాద్ నుంచి శామీర్‌పేట వరకు కారిడార్ రోడ్డును సుమారు రూ.8వేల కోట్లతో నిర్మించనున్నారని చెప్పారు. పాఠశాలల భవన నిర్మాణాలకు 300కోట్ల రూపాయలు కేటాయించినట్లు వివరించారు. లేనిపోని ఆరోపణలు చేస్తూ సిఎం జోలికి ఎవరు వచ్చినా తాట తీస్తామని వజ్రేశ్‌యాదవ్ విపక్షాలకు హెచ్చరించారు.

మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కండి

కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న నగర మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలని వజ్రేశ్‌యాదవ్ పార్టీ నాయకులకు పిలుపు నిచ్చారు. డివిజన్, గ్రామ, బూత్ స్థాయిల్లో పార్టీ కమిటీలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు.

సర్వేల ఆధారంగానే టికెట్లు

మున్సిపల్ ఎన్నికల్లో సర్వేల ఆధారంగానే టికెట్లు ఖరారు చేస్తామని తేల్చిచెప్పారు. ప్రజల మధ్య ఉన్న నాయకులకు ఆదరణ దక్కుతుందన్నారు.

అనుబంధ కమిటీలే కీలకం: మాజీ ఎమ్మెల్యే

మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో పార్టీ కమిటీలు, అనుబంధ కమిటీలు పకడ్బందీగా ఏర్పాటు జరగాలన్నారు. సమావేశంలో డిసిసి మాజీ అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.మహిపాల్‌రెడ్డి, శామీర్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నక్క సందీప్‌గౌడ్, రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఎ,బి బ్లాక్‌ల పార్టీ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి సత్యనారాయణ, జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు ఎస్.మధుసూదన్‌రెడ్డి, బి.కిషోర్ యాదవ్, ఎద్దు నాగేశ్‌యాదవ్,ఎం.మహేందర్‌యాదవ్, ఎస్.వేణుగోపాల్‌రెడ్డి, వి.అశోక్,శ్రీనివాస్, అంజనేయులు, రవీందర్‌గౌడ్, మోహన్‌రెడ్డి, ఇందిర, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరిగి సబ్ జైలులో రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్పి స్నేహా మెహ్రా

సబ్ జైలులో నిరంతర నిఘా

భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ తనిఖీ

పరిగి, ఆగస్టు 19, ప్రభాతవార్త : పరిగి సబ్ జైలులో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రతాచర్యలను తీసుకోవాలని వికారాబాద్ ఎస్పి స్నేహా మెహ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం పరిగి సబ్ జైలును తనిఖీ చేశారు. సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించి, సబ్ జైలులోని భద్రతా ఏర్పాట్లు, ఖైదీల భద్రత, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా సిబ్బంది విధులవంటి అంశాలపై ఆరా తీశారు.. జైలులోకి అనుమతి లేని వ్యక్తులను, వస్తువులను ప్రవేశించకుండా కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టాలన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో

ముందస్తు ప్రణాళికలుండాలి

అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్, జైలు సిబ్బంది సమన్వయంతో చర్యలు చేపట్టాలని, ముందస్తు ప్రణాళికలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. భద్రతా ప్రమా ణాలను ఎప్పటి కప్పుడు సమీక్షిస్తూ, లోపాలు గుర్తించిన వెంటనే వాటిని సరిది ద్దాలని తెలిపారు.. భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధులు, అందు బాటులో ఉన్న భద్ర తా పరికరాలపై జిల్లా ఎస్పీకి జైలు అధికారులు వివరిం చారు. జిల్లా అదనపు ఎస్పీ రాజేశ్ మీనా, డిఎస్పి శ్రీనివాస్, ఏఆర్ డిఎస్పి వీరేష్, సిఐ కొండల్ రెడ్డి, పరిగి సబ్ జైల్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్, పరిగి ఎస్ఐ మోహన కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో సూచనలు చేస్తున్న కలెక్టర్ మనుచౌదరి

ప్రతి దరఖాస్తూ జల్లెడ!

♦సర్వే నంబరుతోపాటు జాబితాతో స్వయంగా సరిచూసిన కలెక్టర్ ♦రిజిస్ట్రేషన్ స్లాట్ బుక్ చేసుకునేవారికి క్లియరెన్స్ ఉండాలని ఆదేశం

మేడ్చల్, ఆగస్టు 19. ప్రభాతవార్త: ప్రజలు స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్‌కు వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్‌డేట్ చేసిన లిస్ట్ ప్రకారం 22ఎలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల క్లియరెన్స్ చేసి ట్రాన్సాక్షన్లు సులభంగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు.

బుధవారం మేడ్చల్ పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాలలో 22ఎ లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల క్లియరెన్స్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మేడ్చల్, దుండిగల్ తహసీల్దార్ల వద్ద ఉన్న 22ఎ జాబితాలో ఉన్న ప్రతి దరఖాస్తును సర్వే నంబరుతో పాటు రిజిస్టరేషన్ కార్యాలయం వారి వద్ద ఉన్న జాబితాతో సరిచూసి కలెక్టర్ పరిశీలించారు.

నిషేధిత భూముల సమస్యలపై సమీక్ష

జిల్లాలోని సెక్షన్ 22ఎ (నిషేధిత భూములు) సంబంధించి ఉన్న సమస్యలపై వివరంగా సమీక్షి ంచి, 22ఎ నిషేధిత భూముల జాబితాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అప్‌డేట్ చేసిన లిస్ట్ ప్రకారం సేవలు అందిస్తూ, ప్రజలు స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్‌కు వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాన్సాక్షన్లు సులభంగా అయ్యే లా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఆన్ లైన్‌లో రిజిస్ట్రేషన్ స్లాట్ బుక్ చేసుకునే నాటికి 22ఎలో వారికి క్లియరెన్స్ ఉండేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

లింక్ డాక్యుమెంట్స్‌తో వెరిఫికేషన్

లింక్ డాక్యుమెంట్స్‌తో వెరిఫికేషన్ చేసుకొని యూఎల్‌సి కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే జాబితా నుండి క్లియరెన్స్ చేయా లని కలెక్టర్ సూచించారు. యుఎల్‌సిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన తొలగించేలా ఆదేశాలు జారీ చేశారు. స్లాట్ బుక్ అయిన తర్వాత పెండింగ్‌లో ఉన్న డాక్యుమెంట్లను త్వరగా క్లియర్ చేసేలా సబ్‌రిజిస్ట్రార్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రిజిస్ట్రారర్ ఆశోక్, మేడ్చల్, దుండిగల్ తహసీల్దార్లు భూపాల్, రాజేశ్వర్ రెడ్డి, రిజిస్ట్రేషన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటుతున్న ఎస్పి

సమాజ రక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ

మోమిన్‌పేట్, ఆగస్టు 19,ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణలోనే కాదు... పచ్చదనాన్ని పెంచడంలోనూ ముందుండాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహా మిశ్రా పిలుపునిచ్చారు. మొయినాపేట్ సిఐ కార్యాలయంలో బుధవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని మోమిన్‌పేట్, మార్పల్లి, నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ల శాంతిభద్రతలు, నేర పరిస్థితులు, తీవ్రమైన నేరాల దర్యాప్తు, పెండింగ్ కేసులు, పోలీస్ రికార్డులు తదితర అంశాలపై సమీక్షించారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటి స్వయంగా నీళ్లు పోశారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిదీ అని సిబ్బందికి సూచించారు. ఒక మొక్క నాటడం అంటే... భావి తరాలకు స్వచ్ఛమైన గాలిని, ఆయుష్షును ప్రసాదించడమేనన్నారు.

గాజులరామారం యుపిహెచ్‌సిలో ఆగమాగం

మేడ్చల్

జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, ప్రభాతవార్త : వైద్యులు, సిబ్బంది విధి నిర్వాహణలో బాధ్యతాయుతంగా వ్యవరించాలని, మెడికల్ ఆఫీసర్, ల్యాబ్‌టెక్నీషియన్‌లు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావటం పట్ల మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె.ఆనంద్ అసహనం వ్యక్తం చేశారు. బుధవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని గాజులరామారం ప్రాథమికోన్నత ఆరోగ్యకేంద్రాన్ని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె.ఆనంద్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆరోగ్యకేంద్రం రికార్డులను, రిజిష్టర్స్‌ను ఆయన తనిఖీ చేశారు. విధుల్లో ఉండాల్సిన మెడికల్ ఆఫీసర్, ల్యాబ్‌టెక్నీషియన్ ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావటం పట్ల ఆయన వారి నుంచి సంజాయిషీ ఇవ్వాలని సూచించారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. యుపిహెచ్‌సిలోని మందుల నిల్వలను, స్టాక్ రిజిష్టర్‌తో సరిపోల్చి పరిశీలించారు. మందుల లభ్యత, సమీప గడువు ఉన్న మందులను తనిఖీ చేసి వాటి వినియోగం స్టాక్ నిర్వాహణపై సిబ్బందికి ఆయన తగిన సూచనలు చేశారు. యాంటీ రేబీస్ వ్యాక్సిన్, యాంటి స్నేక్ వీనం మందుల నిల్వలు, వాటి నిర్వాహణ విధానం, వ్యాక్సినల్‌లు ఇతర అవసరమైన మందుల కోల్డ్ చైన్ నిర్వాహణను పరిశీలించారు. రికార్డులను, ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు అయిన సమాచారంతో తనిఖీ చేశారు. యుపిహెచ్‌సిలో వైద్య సేవల పనితీరుపై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజలకు ఆరోగ్యసేవలు అందించాలని, నిర్లక్ష్యం చేయకూడదని పనితీరును మెరుగుపర్చాలని సిబ్బందికి ఆయన ఆదేశించారు. ఓపి సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, ఎఎన్‌సి, ఎన్‌సిడి స్క్రీనింగ్, చికిత్స సేవలను మరింత మెరుగుపర్చాలని సిబ్బందికి డిఎంఅండ్‌హెచ్ఓ సూచించారు. పాఠశాలలో సమన్వయంతో చేసుకుని హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అర్హులైన విద్యార్థులకు టీకాలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె.ఆనంద్ సిబ్బందిని ఆదేశించారు.

ఇష్టారాజ్యంగా సిబ్బంది

అనుమతి లేకుండా మెడికల్ ఆఫీసర్ డుమ్మా

ల్యాబ్‌టెక్నిషియన్‌లదీ అదే తీరు

డిఎంఅండ్‌హెచ్ఓ ఆకస్మిక తనిఖీలో బయటపడ్డ బాగోతం

ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డిఎంఅండ్‌హెచ్ఓ

ఉన్నట్టుండి కుండపోత!

పాతబస్తీలో బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా కురిసిన కుండపోత వర్షానికి బండ్లగూడ చౌరస్తాలోని డ్రైనేజీ నాలా ఉప్పొంగింది. ప్రధాన రోడ్డుపై ప్రవహించి కిలోమీటర్ల మేర తీవ్ర ట్రాఫిక్ జామ్‌కు కారణ మయింది. సకాలంలో హైడ్రా, ట్రాఫిక్ పోలీసులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై అధ్యాపకులకు ప్రోత్సాహం

ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏఐసిటిఈ శిక్షణ (ఎటిఎఎల్) సహకారంతో హైపర్‌ఫామెన్స్ కంప్యూటింగ్ ఫర్ స్కేలబుల్, ఇంటెలిజెంట్ సిస్టిమ్" అనే అంశంపై ఆగస్టు 17 నుంచి 22, వరకు ఆరు రోజుల ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమానికి జెఎన్‌టియుహెచ్ సుల్తాన్‌పూర్ ప్రిన్సిపాల్ డా.ఎస్.విశ్వనాథ రాజు హజరై ప్రసంగించారు. ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న హెచ్‌పిసి, కంప్యూటింగ్ ఫర్ స్కేలబుల్, ఇంటెలిజెంట్ సిస్టిమ్ తదితర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై అధ్యాపకులకు లోతైన అవగాహన కల్పించడం, పరిశోధన మరియు బోధనలో వాటి వినియోగాన్ని ప్రోత్సహించడం ఈకార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా విశ్వనాథ రాజుతో పాటు కేపీఆర్‌ఈఎస్ సీఈఒ సి.డి.నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనాథ్ కశ్యప్, వైస్ ప్రిన్సిపాల్, వై.విశ్వశ్రీ, కార్యక్రమ కోఆర్డినేటర్ పులిమే సత్యనారాయణ, కోఆర్డినేటర్ రాజేష్ బనాల మాట్లాడుతూ వేగంగా మారుతున్న సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా అధ్యాపకులు నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు అధ్యాపకుల బోధన, పరిశోధన సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ ఆరురోజుల ఎఫ్‌డిపిలో విశ్వనాథ రాజు, ఐసీఎఫ్ఏఐ ప్రొఫెసర్ జయంతి, మహింద్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రవీణ్ అలపాటి, డిలైట్ టెక్ సొల్యూషన్స్ ఎండి శాంతి చెబ్రోలు, పరిశ్రమ నిపుణులు వివిధ సాంకేతిక అంశాలపై సెషన్లు నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి పులిమే సత్యనారాయణ కోఆర్డినేటర్‌గా, రాజేష్ బనాల కోకోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు.

సంత్‌శ్రీ రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

..మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

శామీర్‌పేట, ఆగస్టు 19, ప్రభాతవార్త:

సంత్‌శ్రీ రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాల పోస్టర్‌ను మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. బుధవారం మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు సంత్‌శ్రీ రవిదాస్ మహారాజ్ సమాజానికి అందించిన సేవలు, సమానత్వం, సామాజిక న్యాయం, మానవతా విలువలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకవెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పోస్టర్

సంత్‌శ్రీ రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ పాల్గొన్న బిజెపి నాయకుల దృశ్యం

ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఎస్సీమోర్చ అధ్యక్షులు కైర యాదగిరి, ప్రధాన కార్యదర్శి మంచాల మహేందర్, అలియాబాద్ మున్సిపల్ వైస్‌చైర్మన్ కె.మాలతిమాదవరెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ కైర గణేశ్, మూడుచింతలపల్లి మండల బిజెపి అధ్యక్షులు తొప్పెట్ల నరేందర్‌గౌడ్, ఎస్సీ మోర్చ సీనియర్ నాయకులు జాం సుధాకర్, జవహర్‌నగర్ బాబు, రాంబాబు, పలువురు జిల్లా, మండల, మున్సిపల్స్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లతో పేదల జీవితాల్లో ఆనందం

ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: తెలంగాణరాష్ట్రంలో ప్రతి పేదవాని సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంలో సాధ్యమని పేదవాళ్ల ఆత్మగౌరవానికి చిహ్నం ఇందిరమ్మ ఇండ్లు అని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్ పరిధిలోని ఫకీర్‌టెక్యా తండాలో బుధవారం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు వడ్త్యా లలిత రాజు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరై డిసిసి ఉపాధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్‌తో కలిసి కలిసి నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేస్తుందని, రానున్న రోజులలో అర్హులైన ప్రతి ఒక్కరికి మరిన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఘణాపూర్ పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లు అతి త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకుని అత్యధికంగా గృహప్రవేశాలు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేముల మమతగౌడ్, మాజీ ఉప సర్పంచ్ వేముల సత్తయ్య గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి కవాడి మాధవ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు వడ్త్యా జయందర్‌నాయక్, వేముల శంకర్ గౌడ్, నానావత్ సురేష్‌నాయక్, బర్ల అనిత, మాజీ కో ఆప్షన్ సభ్యురాలు పైళ్ల లత రెడ్డి, జిల్లా ఎన్‌ఎస్‌యుఐ కార్యదర్శి నానావత్ శివాజీనాయక్, నాయకులు వేముల పరమేష్ గౌడ్, నానావత్ హుస్సేన్ నాయక్, రామావత్ చందర్ సింగ్, తాటికొండ మల్లేష్‌గౌడ్, గడ్డం శ్రీనివాస్, వడ్త్యా సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడు మృతి
డ్రైవర్ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

తలకొండపల్లి ఆగస్టు 19, ప్రభాతవార్త:

తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పోతుగంటి జంగయ్య బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తోటి డ్రైవర్ల సంఘం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. డ్రైవర్ గా పనిచేసిన జంగయ్య అకాల మృతి చెందడం కుటుంబానికి తీరని లోటని వారన్నారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు డ్రైవర్ సంగం ఆధ్వర్యంలో 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి డ్రైవర్ సంగం నాయకులు తదితరులు ఉన్నారు.

టీజీఎస్ జిల్లా అధ్యక్షులుగా మారం లక్ష్మారెడ్డి ఎన్నిక

ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: తెలంగాణ జన సమితి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులుగా మారం లక్ష్మారెడ్డి ఎన్నిక అయ్యారు. రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మేడ్చల్ జిల్లా కమిటీ సమావేశం టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్, బైరి రమేష్ హాజరై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సమావేశంలో మేడ్చల్ జిల్లాలో పార్టీ అభివృద్ధి, పార్టీ నిర్మాణంపై చర్చించారు. ఈసమావేశంలో ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన మారం లక్ష్మారెడ్డిని జిల్లా అధ్యక్షులుగా నియమించగా ప్రధాన కార్యదర్శిగా దయాకర్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసును ఎన్నుకున్నారు. పూర్తిస్థాయి కమిటీని త్వరలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి ఎన్నుకోవాలని సూచించారు. ఈసందర్భంగా లక్ష్మారెడ్డిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కమిటీసభ్యులు ఎం.ఆశోక్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు అంజనేయులు, యువజన విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎర్ర వీరన్న, మేడ్చల్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రాజు ముదిరాజ్, వెంకట చారి, లక్ష్మణ్, సూరం నరసింహులు, రవి, శ్రీనివాసరెడ్డి, సుమంత్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

టీజెఎస్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికన లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఇస్మాయిల్ ఖాన్‌గూడలో అర్ధరాత్రి వేళ శ్మశాన వాటిక కూల్చివేత

ఆందోళనకు బిగిన గ్రామస్తులు

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 19, ప్రభాత వార్త: మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పోరేషన్ పరిధి ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్‌లోని ఇస్మాయిల్ ఖాన్‌గూడ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి శ్మశానవాటికను మున్సిపల్ అధికారులు పోలీస్‌బందోబస్తుతో వచ్చి కూల్చివేయించడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అర్ధరాత్రి వేళ పోలీసుల బండోబస్తు మధ్యన అధికారులు హిందూ శ్మశాన వాటికను కూల్చివేయడంతో పెద్ద ఎత్తున గ్రామస్తులు అక్కడికి చేరుకుని ఆందోళన చేపట్టగా పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టి పోలీస్‌వ్యాన్‌లో పోచారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున తాహసీల్దార్, మున్సిపల్ కార్యాలయం బైఠాయించి రోజంతా ఆందోళన చేపట్టారు. గ్రామంలోని సర్వేనెంబరు 71,75లో దాదాపు 28 గుంటల భూమిలో గ్రామస్తులు శ్మశాన వాటికకు వినియోగిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పిల్లల బొందలగడ్డగా ఈ స్థలం వాడుకలో ఉండగా ఇటీవల గ్రామానికి శ్మశాన వాటిక రైల్వేట్రాక్ అవతలవైపు ఉండటంతో ఇదే శ్మశాన వాటిలో దహనకాండలతో పాటు స్నానాల గదులు ఏర్పాటు చేశారు. కొందరు స్థానిక కాలనీవాసులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఎలాంటి విచారణ చేపట్టకుండా మున్సిపల్ అధికారులు రాత్రికి రాత్రే గ్రామంలోని శ్మశాన వాటికలో దహనవాటికతో పాటు స్నానాల గదులను జేసీబీ యంత్ర సహాయంతో కూల్చివేశారు. ఉదయం విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలికి చేరుకుని అధికారుల వైఖరిని ప్రశ్నించారు. ఇదే సమయంలో అక్కడికి చేరుకున్న పోలీసులకు, గ్రామస్తులకు మధ్య తీవ్ర వాగ్వివాదం,

ఇస్మాయిల్‌ఖాన్‌గూడ శ్మశాన వాటిక వద్ద కూల్చివేతను నిరసిస్తూ పెద్ద ఎత్తున గుమిగూడిన గ్రామస్తులు.

తోపులాటలు చోటుచేసుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అర్ధరాత్రి వేళ అధికారులు శ్మశానవాటికను ఎందుకు కూల్చివేయాల్సి వచ్చిందో మున్సిపల్ అధికారులు వివరణ ఇవ్వాలని గ్రామస్తులు ముక్తకంఠంతో పార్టీలకు అతీతంగా డిమాండ్ చేశారు. గత కొన్నియేండ్లుగా పిల్లల బొందగడ్డగా పేరొందిన స్థలంలోనే స్నానాల గదులు, దహన కాండ ఏర్పాటు చేసి వినియోగిస్తున్నారు. గ్రామ అవసరాలను కాదని ఎవరిమెప్పు కొరకు అధికారులు శ్మశాన వాటికను తొలగించడం ఎమిటియని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. శ్మశాన వాటిక స్థలంపై ఎదైనా వివాదం ఉంటే అధికారులు గ్రామస్తుల సమక్షంలో అందరికి తెలియజెప్పాల్సిందిపోయి తమ ఇష్టానుసారం అధికారులు చర్యలు తీసుకోవడంలో గల అంతర్యమేమిటని గ్రామస్తులు అధికారులను నిలదీస్తున్నారు. తమకు న్యాయం చేయాలని, తొలగించిన శ్మశాన వాటిక స్థలంలోనే కూల్చివేతలను తిరిగి నిర్మించాలని, అందుకు బాధ్యులైన మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసనదీక్ష చేపట్టారు.

సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ 641 జీవోను రద్దు చేయాలి

మాట్లాడుతున్న పాలమాకుల జంగయ్య

షాద్‌నగర్, ఆగస్టు 19, ప్రభాతవార్త : సిద్దాపూర్ కు ప్రమాదంగా మారిన డంపింగ్ యార్డ్ జీవో 641 రద్దు చేయాలని జిల్లా అభివృద్ధికి దోహదపడే పాలమూరు రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకానికి నిధులను పెంచి సత్వరమే ప్రాజెక్టును పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్ర నేడు షాద్నగర్ పట్టణానికి వచ్చిన సందర్భంగా అంబేద్కర్ కూడలిలో సభ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో విలేకరుల సమావేశంలో జంగయ్య మాట్లాడారు బద్దూవ్ జరూరి హై మార్పు కావాలి సిపిఐ కేంద్ర కమిటీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లాలో ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాలమాకుల జంగయ్య తెలిపారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో బస్సు యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు నరేంద్ర మోడీ అధికారంలో కి రాకముందు మన జిడిపి అలాగే రూపాయి విలువ సాధారణ స్థితిలో ఉండేదని ఈ 12 సంవత్సరాల కాలంలో పెద్ద ఎత్తున దిగజారిపోయి మన ఆర్థిక పరిస్థితి మరింత సంక్షోభంలో పడిందని ఆయన విమర్శించారు నరేంద్ర మోడీ విధానాలు కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా ఉన్నాయి తప్ప పేద మధ్యతరగతి కార్మిక వర్గాలకు ఎలాంటి న్యాయం జరగడం లేదని ఆయన తెలిపారు కార్పొరేట్స్ కు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్మిక హక్కులను కాలరాసిందని ఆయన దుయ్యబట్టారు సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తున్న మోడీ ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టి నిరుద్యోగాన్ని పెంచుతున్న పరిస్థితి కనబడుతున్నదని దేశంలో నిరుద్యోగులు యువత ఏకమై నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా పోరాటం నిర్వహిస్తున్నారని వారిని జంగయ్య అభినందించారు ఈ ప్రజా చైతన్య యాత్ర 21న అబ్దుల్లాపూర్మెట్ మండలంలో భారీ బహిరంగ సభతో ముగిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడారు పాల్గొన్న నాయకులు సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు బుద్దుల జంగయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం ఎం శ్రీను పి శివకుమార్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి.వంశీచంద్రెడ్డి ఏం పవన్ చంద్రబాబు ఆకాష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

నీటి సమస్య వెంటనే పరిష్కరించాలి

గిరిజన ఆశ్రమ పాఠశాలలో కట్టేల పొయ్యిని పరిశీలిస్తున్న కలెక్టర్

బండవెల్కిచర్ల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

కుల్కచర్ల,ఆగస్టు 19, ప్రభాతవార్త : గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న నీటి సమస్యను గ్రామ పరిసరా ప్రాంతంలో జ్వలిస్టు ద్వారా నీటి వేతికి బోరు వేయించివరిష్కరించాలి జిల్లా కలెక్టర్ దివక్ తివారి అధికారులకు అదేశించారు.బుధవారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖి చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినులతో ముఖాముఖి అయ్యారు. వారి చదువుల కోసం ఆరా తీశారు. పాఠశాల స్టాక్ రిజిస్టర్, విద్యార్థుల హజరును పరిశీలించారు.వంట గదిని పరిశీలించివంట కట్టేల పొయితో చేస్తుండడంతో ఇందేమిటని ప్రశ్నించార్లు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కెవలం 6 సిలిండర్లు ఉన్నయని తెలిపారు.సివిల్‌సప్లై అధికారులకు ఫోన్ చేసిమాట్లాడారు. 15 గ్యాస్ సింలిండర్లు వెంటనే మంజురు చేయాలని అదేశించారు. మెమెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అదేశించారు.పాఠశాల అవరణలో స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. గ్రామంలో నిర్మిస్తున్న చెంచుల మల్టిపర్‌పస్ సెంటర్ నాణ్యత లేదని, గొడలకు కనిస నిరు కుడా కొట్టడం లేదని పలువు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వెంటనే అక్కడి వెళ్లారు. అందుబాటులోకంట్రాక్టర్ లేకపోవడంతో ఫోన్ చేశారు. ఇతర గ్రామాలో ప్రాంరంభానికి సిద్దంగా ఉన్నయని బండవెల్కిచర్లలో 60 శాతం కూడా పూర్తి కలేదని మండిపడ్డారు.నాణ్యతంగాప్రతి రోజు గొడలకు నీరు అందించాలని, త్వరగా పూర్తి చేయాలని కంట్రాక్టర్ అదేశించారు.అనంతరం గ్రామంలో నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ ఇల్లును సందర్శించారు.ఇంటి యాజమనితో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరలక్ష్మి,మండల విద్యాధికారి అబిబ్‌అహ్మద్,ఎంపిడి రామకృష్ణ,తాసిల్దార్ పురుషోత్తం,సర్పంచ్ శ్రీనివాస్,,ఎంపిఒ భాస్కర్ గౌడ్ ,మారెట్‌కమిటి ఛైర్మన్ ఆంజనేయులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన పంటలతో పాటు అనుకూలమైన అంతర పంటలను సాగు చేయడం ద్వారా భూమి ఉత్పాదకతను వినియోగించుకోవడంతో రైతులకు అదనపు ఆదాయం సమకురుతుందనిజిల్లా కలెక్టర్ దివక్ తివారి అన్నారు.మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో రైతు సంజీవరెడ్డి,6.5 ఎకరాల్లో ఆయిల్‌పామ్‌ను,మరియు గులాబీ,కూరగాల తోటనుఅధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దివక్ తివారి మాట్లాడుతూ..ఆయిల్‌పామ్ సాగు విస్థీర్ణాన్ని మరింత పెంచేందుకు రైతులు ముందుకు రావాలని

సూచించారు.ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు అవసరమైన ఆయిల్‌పామ్ మొక్కలు, బిందు సేద్యం తదితరాలకు రాయితీ సహాయం అందింస్తున్నందున ఆసక్తి మరియుఆర్హత కలిగిన రైతులు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆయిల్‌పామ్ తోటల్లో రైతులు అంతయ పంటలు కూరగాయలు, పేసర్లు,బొబ్బర్లు,వేరుశెనగ, తదితరు పంటలు సాగు చేసుకోవాలని వివరించారు. ఆయిల్‌పామ్ తోటలకు ఉద్యాన శాఖ ద్వారా ఎకరానికి రూ.4200 చోప్పున నాలుటు సంత్సరాలుప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు. రాంనగర్ గ్రామంలో రైతు 4.5 ఎకరాల్లో బీర,కాకర,చిక్కుడు,టమాట పంటలను మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్నక్షేత్రాలను సందర్శించారు.కూరగాయల సాగు మరియు మల్చింగ్ విధానాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాయితీ ద్వారా రైతులకు సహాయం అందిస్తోందని తెలిపారు.మల్చింగ్‌కు ఎకరాలనికి రూ.8000 వరకు రాయితీ అందిస్తునట్లు పేర్కొన్నారు.అసక్తి గల రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జిల్లాపట్టు పరిశ్రమ అధికారి సత్తార్,అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు మేరుగైన వైద్య సేవలు అందించాలి....

ప్రజలకు మేరుగై వైద్య సేవలు అందించాలని కలెక్టర్ దివక్ తివారి కలెక్టర్ దివక్ తివారి సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని తపిఖి చేశారు.జరుగుతున్న వైద్య సేవలను పరిశీలించారు.ఆసుపత్రిలోని వివిధ విభాగాను సందర్శించారు.రోగులకు అందుతున్న వైద్యం,మందల లభ్యత,వైద్యసిబ్బంది పని తీరు.,పారిశుద్యనిర్వహణ తదతర అంశాలను పరిశీలించారు.రోగులకు ఎలాంటి ఇబ్బందుల కలగకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.థోబి పోస్టు ఏర్పాటు చేయాలని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వార్డు సభ్యులు వెంకటేష్ కలెక్టర్ దివక్ తివారితో కోరారు.1996 నుండి ప్రభుత్వ ఆసుపత్రిలో 500లకు పనిచేసుందని అందుకు ప్రభుత్వం అమెను గుర్తించి ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాఅధికారి కిరణ్ కుమార్ గౌడ్, సర్పంచ్ ఆంజిలయ్య,మండల అధ్యక్షులుగోపాల్ నాయక్, ఉప సర్పంచ్ వియక్ కుమార్, ఆయ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

గులాజి తోటలో పూలను పూవ్వులను, కూరగాలను పరిశీలిస్తున్న కలెక్టర్

ఆ.. లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకండి

శామీర్‌పేట, ఆగస్టు 19, ప్రభాతవార్త : సుఖవ్యాధుల లక్షణాలు కనిపిస్తే వెంటనే అర్హత గల వైద్యులను సంప్రదించాలని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి సూచించారు. బుధవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద సిఆర్‌జి కేర్ ఆధ్వర్యంలో సుఖవ్యాధులు వాటి నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం జరిగింది. సిఆర్‌జి కేర్ ప్రతినిధులు సుఖవ్యాధులు వ్యాప్తి చెందె విధానాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షితమైన ఆరోగ్య అలవాట్లు, సమయానికి వైద్య సలహా పొందటం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల్లో సుఖవ్యాధులపై అవగాహన పెంపొందించటం, అపోహలను తొలగించటం, వ్యాధుల నివారణకు అవసరమైన జాగ్రత్తలను తెలియజేయటం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి మాట్లాడుతూ సుఖవ్యాధులపై ప్రజలు అపోహలకు లోనుకాకుండ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే అర్హత గల వైద్యులను సంప్రదించి తగిన వైద్య పరీక్షలు, చికిత్సలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌జి కేర్ ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

అంసాన్‌పల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

రూ.61 లక్షలతో నిర్మించిన పాఠశాల భవనం ప్రారంభం..

రూ.30 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న తిరుపతిరెడ్డి

దుద్యాల్, ఆగస్టు 19, ప్రభాతవార్త: మండల పరిధిలోని అంసాన్‌పల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రూ.61 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్‌రెడ్డి కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయతీకి నూతన భవనం నిర్మించేందుకు మంజూరైన రూ.30 లక్షల నిధులతో చేపట్టనున్న నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నూతన పాఠశాల భవనంతో విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని, గ్రామపంచాయతీ భవనం అందుబాటులోకి వస్తే ప్రజలకు పాలనాపరమైన సేవలు మరింత సులభంగా అందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్, అంసాన్‌పల్లి సర్పంచ్ పుష్పమ్మ రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వెంకటయ్య, మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, ప్రజలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యా భవిష్యత్తు ఏమిటి

షాద్‌నగర్, ఆగస్టు 19, ప్రభాతవార్త : షాద్ నగర్ నియోజకవర్గ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో వీలినం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని, పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో ఈరోజు షాద్నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో జీవో నెంబర్ 97ను రద్దు చేసే భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్య అనేది పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించే ఒక ప్రత్యేక వ



ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉంటా

శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త: పోచారం డివిజన్ వెంకటాపూర్ శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులచే బుధవారం ఆలయ ఈవో పదవీ ప్రమాణం చేయించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా నీరుడి కుమార స్వామి, కమిటీ డైరక్టర్లుగా చెరుకూరి కృష్ణ, రాయబండ అరుణ్‌తేజ్, డి. శైలజ, ఎం. లక్ష్మీప్రసన్నల చేత ఆలయ అధికారులు ఈవో భాగ్యలక్ష్మీ, ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్‌లు పదవీ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పజ్రేశ్ యాదవ్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేశ్‌లు పాల్గొని నూతన కమిటీని అభినందించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ చైర్మన్ కుమార స్వామి మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ప్రతి శనివారం అన్నప్రసాద వితరణ నిర్వహిస్తామని, ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్, దేవాదాయ మాజీ చైర్మన్ ఊదరి వేణుగోపాల్, చింతపంటి సత్తయ్య, అశోక్, బి. నగేశ్ గౌడ్, మెట్టు గణేశ్ యాదవ్, మాజీ సర్పంచ్ బాల్‌రాజ్, భోజిరెడ్డి, పసులాది నర్సింగ్ ముదిరాజ్, కె. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పనగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమయ్య యాదవ్

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

కీసర,ఆగస్టు19,ప్రభాతవార్త:ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమయ్య యాదవ్ అన్నారు.బుధవారం నాగారం డివిజన్ పరిధిలోని అయ్యప్పనగర్ కాలనీలో 70 లక్షల రూపాయలతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్పనగర్ కాలనీ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో,నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబందిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింత సరిత రమేష్,నాయకులు కౌకుట్ల జీవన్‌రెడ్డి,రేగు అశోక్,కాలనీ అధ్యక్షులు భద్రేష్ చారీ,ప్రధాన కార్యదర్శి దేవి వర ప్రసాద్,రాజు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

దుద్యాల్, ఆగస్టు 19, ప్రభాతవార్త: మండలంలో ఎరువుల విక్రయాలపై మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందం విస్తృతంగా తనిఖీలు నిర్వహించింది. ఎరువుల దుకాణాల్లో నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ ధరలు, బిల్లులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు కొరత లేకుండా సకాలంలో అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ప్రభుత్వ నిర్దేశిత ధరలకు మాత్రమే ఎరువులు విక్రయించాలని, ప్రతి కొనుగోలుదారుడికి తప్పనిసరిగా బిల్లు అందించాలని స్పష్టం చేశారు.

ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు పాల్పడినా, నిబంధనలు ఉల్లంఘించినా సంబంధిత డీలర్లపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

రైతులకు నాణ్యమైన ఎరువులు అందేలా మండలంలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ తనిఖీల్లో ఏడీఏ కోడంగల్ వెంకటేశం, తహసీల్దార్ కిషన్, ఎంపీడీవో జైపాల్‌రెడ్డి, ఎస్సై శ్రీశైలం, మండల వ్యవసాయ అధికారి తులసి, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాప్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ బృందం

నాగారంలో పర్యటించిన ఎంపి ఈటల రాజేందర్

కీసర,ఆగస్టు19,ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్ 5 కాలనీలో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి బుధవారం ఎంపి ఈటల రాజేందర్ పర్యటించారు.పలు కాలనీలలో పర్యటించి స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా సీసీ రోడ్డు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,వీధి దీపాలు,రోడ్ల నిర్మాణం తదితర మౌళిక వసతుల సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీనగర్,చండీశ్వర్ నగర్,సాయికృష్ణ కాలనీ,ఇందిరా ప్రియ దర్శిని కాలనీ,శ్రీ రామ్ నగర్ కాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.కాలనీలలో నెలకొన్న సమస్యలను సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్‌రెడ్డి,నాగారం మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,మాజీ కౌన్సిలర్ బిజ్జు శ్రీనివాస్‌గౌడ్,నాయకులు సురేష్,నాగరాజు,రవీందర్ రెడ్డి,నరేష్,పీపీఆర్,వెంకటన్న,కాలనీ అధ్యక్షులు రవి,మెరుగు శ్రీనివాస్‌రెడ్డి,ఆశీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగారం కాలనీలలో స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎంపి ఈటల రాజేందర్

హౌసింగ్ బోర్డు కాలనీ-లైబ్రరీ రోడ్డుకు మోక్షం

మేడ్చల్, ఆగస్టు 19, ప్రభాతవార్త : మేడ్చల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ మీదుగా లైబ్రరీ వరకు వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణానికి ఎట్టకేలకు శ్రీకారం చుట్టనున్నారు. ఎన్నో రోజులుగా గుంతలమయంగా మారిన ఈ రోడ్డుతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు సమాచారం.

గత కొంతకాలంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పలుమార్లు నిరసనలు, ధర్నాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి బుధవారం జీహెచ్ఎంసీ సర్కిల్ ఏఈతో పాటు సూపర్‌వైజర్ లావణ్య, కాంట్రాక్టర్ మల్లేశం రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని ఏఈ కాంట్రాక్టర్ మల్లేశంకు సూచించారు. నాసిరకం పనులకు తావు లేకుండా నాణ్యమైన మెటీరియల్‌ను వినియోగించి, నిబంధనల ప్రకారం రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.

హౌసింగ్ బోర్డు కాలనీ మీదుగా వెళ్లే ఈ రహదారి మేడ్చల్‌లో అత్యంత రద్దీగా ఉండే మార్గాల్లో ఒకటిగా మారింది. ఈ రోడ్డు మీదుగానే తహసీల్దార్ (ఎంఆర్ఓ) కార్యాలయం, రిజిస్ట్రేషన్ కార్యాలయం, రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఆస్పత్రి తదితర ప్రాంతాలకు ప్రతిరోజూ అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.

అయితే చాలాకాలంగా రోడ్డు గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచి పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. అత్యవసర పనుల కోసం వెళ్లే ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న ఈ రోడ్డు నిర్మాణానికి ఎట్టకేలకు నిధులు మంజూరు కావడం, అధికారులు స్థలాన్ని పరిశీలించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి నాణ్యతతో పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పనులు చేపట్టేందుకు రోడ్డును పరిశీలిస్తున్న జీహెచ్ఎంపీ సర్కిల్ ఏఈ,

అంగన్‌వాడీ టీచర్ అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన

మేడ్చల్, ఆగస్టు 19, ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధృవ పత్రాల పరిశీలన ప్రక్రియను మేడ్చల్ ఐసిడిఎస్ సిడిపిఓ ప్రాజెక్ట్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ ధృవపత్రాల పరిశీలన ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సందర్శించి పరిశీలించారు. అభ్యర్థులు సమర్పించిన దరఖాస్తులు, ధృవపత్రాలను ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలకు అనుగుణంగా క్షుణ్ణంగా పరిశీలించారు.

అభ్యర్థులు సమర్పించిన ధృవపత్రాల ప్రామాణికత, వివరాల నిర్ధారణ కోసం సంబంధిత శాఖల రికార్డులతో పరిశీలించారు. ఈ ప్రక్రియలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, రెవెన్యూ శాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొని సహకరించారు.

అభ్యర్థుల విద్యార్హతలు, జనన తేదీ, స్థానికత, కుల ధృవపత్రంతో పాటు ఇతర సంబంధిత ధృవపత్రాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్ల నియామక ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతత్వంతో పాటు మెరిట్ ఆధారిత ఎంపికకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అధికారులు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థుల ఎంపికను ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం తదుపరి ప్రక్రియ ద్వారా పూర్తి చేయనున్నట్లు తెలిపారు.19ఎండిసి04ఃఅంగన్‌వాడి టీచర్ అభ్యర్థుల దరఖాస్తు పత్రాల పరిశీలన ప్రక్రియ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

కళాశాల విద్యార్థులకు కిట్ల పంపిణీ

తలకొండపల్లి ఆగస్టు 19, ప్రభాతవార్త:

తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం నాడు ఉచితంగా కిట్ల పంపిణీ చేశారు. కళాశాల అధ్యాపకులు, గ్రామ ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ బెల్టు షూస్ తో కూడిన కిట్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల ఆదుకుంటుందని విద్యార్థులు చదువులో రాణించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిరంజీవి, ఉప సర్పంచ్ కోటేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ అనిల్, నాయకులు మోహన్ రెడ్డి , తోపాటు అధ్యాపకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

తలకొండపల్లి ,ఆగస్టు 19, ప్రభాతవార్త:

తలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం నాడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫిక్ కలను జ్ఞాపకాలను భద్రపరిచే ఫోటోగ్రాఫర్ సేవలను సమాజం మరువలేదని, ప్రస్తుతం ఫోటో గ్రాఫ్ కి ఎంతో విలువ ఉందని, ప్రతి విషయాన్ని నెమరు వేసుకునేందుకు ఫోటో ఉపయోగ పడుతుందని వారు అన్నారు. అనంతరం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి పలువురికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షులు గుద్దేటి మహేష్ మండల ప్రధాన కార్యదర్శి కాల శేఖర్, సీనియర్ ఫోటోగ్రాఫర్ రాహుల్ డాను శీను నరసింహ శేఖర్ నాగేష్ శ్రీకాంత్ తరుణ్ కృష్ణ మహేష్ కిరణ్ చెన్నకేశవులు సీను నాయక్ శ్రీరామ్ జగన్ వేణు తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు సిఎంఆర్ ఎఫ్ ఎంతో ఉపయోగం

తలకొండపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త:

తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామానికి చెందిన మేడముని రమణి కె సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కును బుధవారం నాడు గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మ మ్మ ఆశన్న ఆధ్వర్యంలో లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో ఎంతోమంది నిరుపేదలకు వైద్య సౌకర్యం కొరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఆర్థికంగా స్థోమత లేని నిరుపేద వారికి ఎంతో ఉపయోగపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మ మ్మ ఆశన్న, గ్రామస్తులు తదితరులున్నారు.

ప్రజా అభివృద్ధికి సహకరించండి

కీసర,ఆగస్టు19,ప్రభాతవార్త: ప్రజా అభివృద్ధికి సహకరించాలని ఘట్‌కేసర్ డిప్యూటీ కమీషనర్ వాణిరెడ్డికి బుధవారం నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లసాని భూమయ్య యాదవ్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంపల్లి గ్రామంలోని పలు కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని కోరానన్నారు.కాలనీలలో నెలకొన్న సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు మెరుగైన మౌళిన వసతులు కల్పించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు.దీనిపై కమీషనర్ స్పందిస్తూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్డు పనులకు త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హమీ ఇచ్చారన్నారు.నాగారం డివిజన్‌తో పాటు రాంపల్లి గ్రామంలోని అన్ని కాలనీలలో సమగ్రంగా అభివృద్ధి చెందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గండి ఓ ప్రకాష్,దొడ్డి బాలనర్సింహ్మ,బలరాం,అబ్దుల్ సమ్మీ తదితరులు పాల్గొన్నారు.

రాంపల్లిలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని డిసికి వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమయ్య యాదవ్

ఋణమాఫీ అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం

ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: ప్రభుత్వం రైతుభరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమచేయాలని ఘట్‌కేసర్ మండల రైతు ఋణమాఫీ సాధన సమితి కన్వీనర్ కంట్లం గౌరిశంకర్ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ లో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ చివరి నాటికి రైతుల ఖాతాలో 3వ విడత రైతుభరోసా డబ్బులు వేస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఇప్పటికి వేయకపోవడంతో రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. సన్న, చిన్నకారు రైతులు ఋణాలు తీసుకువచ్చి పంటల సాగు చేస్తున్నారని ప్రభుత్వం నుంచి వచ్చే రైతు భరోసా డబ్బులు సకాలంలో రాక వ్యాపారులకు వడ్డీలు చెల్లించాల్సి వస్తుందని వాపోయారు. ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘంలో దాదాపు 1,150 మంది రైతులు ఋణాలు పొందగా ఇప్పటి వరకు రైతు ఋణమాఫీ అమలు కాలేదని తెలిపారు. ప్రజలకు విశ్వాసమైన సేవలు అందిస్తామని, అబద్దాలు చెప్పబోమని ప్రమాణ స్వీకారం చేసిన చట్టసభల సభ్యులు ప్రసుత్తం అవాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఋణమాఫీ అమలు చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఘట్‌కేసర్ సొసైటీ రైతుల ఋణాలు మాత్రం ఎందుకు మాఫీ చేయడం లేదని వెంటనే ఋణమాఫీ డబ్బులు రైతుల ఖాతాల్లో వేసేలా చర్యలు తీసుకోవాలని గౌరిశంకర్ విజ్ఞప్తి చేశారు.

సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండండి: సిఐ

ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: సామాజిక మాధ్యమాలలో వస్తున్న ఆకర్షణీయమైన, మోసపూరిత ప్రకటనలను నమ్మి డబ్బులు వెచ్చించకూడదని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ దివిజన్ అంకుశాపూర్ సమీపంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల, మహేంద్రహిల్స్‌లో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి, సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్ హీనా, సిబ్బంది హాజరై విద్యార్థినులకు పలు అంశాలఎపై అవగాహన కల్పించారు. యువత, సమాజాన్ని ప్రభావితం చేస్తున్న రెండు ముఖ్యమైన అంశాలైన మాదక ద్రవ్యాల వ్యతిరేకత, సైబర్ నేరాలపై విలువైన సమాచారాన్ని విద్యార్థులకు అందించారు. సైబర్‌నేరాల పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని, సోషల్ మీడియాలో పోటోలు షేర్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సి పాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై కార్మికులకు అవగాహన

మాట్లాడుతున్న వీరబాబు

నందిగామ, ఆగస్టు 19, ప్రభాతవార్త : నందిగామ మండల కేంద్రంలోని పిత్తి పరిశ్రమ కార్మికులకు బుధవారం ఇన్స్పెక్టర్ వీరబాబు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. మోసపూరిత కాల్స్,ఓటీపీలు, బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోకూడదని అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1990 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ కు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల బారినపడి యువత , కార్మికులు తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దనన్నారు. డ్రగ్స్ రవాణా, వినియోగంపై ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హనుమంతు రాథోడ్, పిత్తి పరిశ్రమ హెచ్ ఆర్ మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**కుల్కచర్ల,ఆగస్టు19 ప్రభాతవార్తఃఃః

ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్ శశిరేఖ యాదయ్య ,ఇతరు నేతలు

వైభవంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

-ప్రారంభించిన సర్పంచ్ శశిరేఖ యాదయ్య

కేశంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త : కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు సిలివేరు అనిత విక్రంలు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్‌చేసి నూతన గృహాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతాయని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేవెళ్ల నర్సింలు, అబ్బి సుందరయ్య, విసనగారి రాఘవేందర్, శంకర్, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్టియుటిఎస్ ధారూర్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

ధారూర్,ఆగస్టు 19, ప్రభాత వార్త: ధారూర్ మండల కేంద్రంలోని శుభం ఫంక్షన్ హాల్లో టీఆర్టియుటిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సర్వసభ్య సమావేశం నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ

హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. స్థానిక సర్పంచ్ ప్రమీల చెన్నయ్య గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కె. చంద్రశేఖర్, అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, మండల ఎంఈఓ చెన్నయ్య, మండల మాజీ ఎంఈఓ పి. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జిహెచ్ఎం రమేష్, జిహెచ్ఎం ఎన్. ప్రభాకర్, జిహెచ్ఎం వెంకటరమణ రావు, జిహెచ్ఎం మహేశ్వర్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు టి. శివాని, ఎం. యశోదాబాయి తదితరులు పాల్గొన్నారు.అలాగే ఎన్నికల అధికారులుగా మహేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాఘవేందర్, హీరామన్, బాభ్య, సతీష్ కుమార్ వ్యవహరించారు. సమావేశంలో భాగంగా నిర్వహించిన ఎన్నికల్లో అన్ని పోస్టులు ఏకగ్రీవం కాగా, కేవలం మండల అధ్యక్ష పదవికి మాత్రమే ఓటింగ్ నిర్వహించారు. మొత్తం 149 మంది ఉపాధ్యాయులు ఓటింగ్ ప్రక్రియలో ఉత్సాహంగా పాలుపంచుకోగా, కే. మాణిక్యం నూతన మండల శాఖ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా జి. మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా టి. సుదర్శన్, మండల అసోసియేట్ అధ్యక్షులుగా బి. శ్రీనివాస్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా జి. ఇందిరా, మండల ఉపాధ్యక్షులుగా కె. బుచ్చయ్య, పి. గోపాల్, మహిళా ఉపాధ్యక్షురాళ్లుగా ఎం. సరిత, బి. సరళ, మండల కార్యదర్శులుగా ఏ. సుధాకర్, జి. ఎల్లప్ప, మహిళా కార్యదర్శిలుగా ఆర్. జ్యోతి, అన్నపూర్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని, ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటూ సంఘాన్ని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులందరం సమన్వయంతో కష్టపడి పనిచేసి మండలానికి మంచి పేరు తెద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు రవీందర్ రెడ్డి, బి. నర్సిములు, బి. శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె. వెంకటగిరి, రాజశేఖర్, నరసింహారాజ్, వెంకట్ రెడ్డి, అశోక్, కుమార్, సత్యం, రాఘవేందర్ గౌడ్, రఘు, వీరప్ప, బాల్ రాజ్, కిష్టయ్య, శివకుమార్, రాజేందర్, శివరామకృష్ణ, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జీవో నెంబర్ 97 శక్తి స్కీమ్‌ను వెంటనే రద్దు చేయాలి

మేడ్చల్‌లోని 44వ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థులు

మేడ్చల్‌లో పాలిటెక్నిక్ విద్యార్థులతో డివైఎఫ్ఐ ధర్నా

మేడ్చల్, ఆగస్టు 19, ప్రభాతవార్త : జీవో నెంబర్ 97 శక్తి స్కీమ్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ పట్టణంలోని 44వ జాతీయ రహదారిపై డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమ అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాల కిరణ్ మాట్లాడుతూ, ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతోందని ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలో ఉన్న ఎస్‌బి టెట్ వ్యవస్థను రద్దు చేసి, కొత్తగా జీవో నెంబర్ 97 ద్వారా శక్తి స్కీమ్‌ను తీసుకురావడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అన్నారు.

గతంలో వొకేషనల్, ఐటిఐ వంటి విద్యా విధానాలను కూడా ఉన్నత విద్యకు పరిమిత అవకాశాలు కలిగే విధంగా రూపొందించారని, దీంతో విద్యార్థులకు పై చదువులు కొనసాగించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయన్నాడు. పాలిటెక్నిక్ విద్యను కూడా అదే తరహాలో పరిమితం చేయడం సరైన విధానం కాదని, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉన్నత విద్య, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా విద్యా విధానం ఉండాలని కోరాడు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని, జీవో నెంబర్ 97 ద్వారా తీసుకొచ్చిన శక్తి స్కీమ్‌ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశాడు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించాడు.ఈ కార్యక్రమంలో సిఐటియూ మేడ్చల్ మండల కార్యదర్శి మందపురం నరేష్, నాయకులు, హర్షిని, దుర్గ, శ్రీజ, భరత్, రాకేష్, ధీరజ్, రామ్, సుశాంత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి, జడ్పిహెచ్ఎస్‌లో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- సమయపాలన పాటించని సిబ్బందిపై ఆగ్రహం

- పదో తరగతి విద్యార్థులకు కీలక సూచనలు

కొత్తూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త: కొత్తూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ముందస్తు సమాచారం లేకుండా పీహెచ్‌సీకి చేరుకున్న ఆమె ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవలతీరును, రోగులకు అందుతున్న సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. ఓపీ, ఐపీ సేవల రికార్డులు, ల్యాబ్ రికార్డులు, మెడికల్ ఫార్మసీ తదితర రికార్డులను తనిఖీ చేసి, ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడివారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. విధులకు సమయానికి హాజరు కాని సిబ్బందిపై అడిషనల్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, రోగులకు సకాలంలో మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు దిశానిర్దేశం. అనంతరం కొత్తూరు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలోని విద్యా వాతావరణం, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాల సమస్యలను ప్రధానోపాధ్యాయులు అంగూర్ నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎదురవుతున్న ఇబ్బందులు, పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులపై వివరాలు సేకరించారు. ముఖ్యంగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో

పిహెచ్‌సిలోఓ తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్

మాట్లాడిన అడిషనల్ కలెక్టర్ పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతిరోజూ క్రమం తప్పకుండా చదువుకోవాలని, సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆమె విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో ప్రజలకు, విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి సూచించారు.

నక్షబాట ఆక్రమణపై డిప్యూటీ తాసిల్దార్‌కు ఫిర్యాదు

కేశంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త : కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామ శివారులో గల నానోతాండకు వెళ్లే నక్ష బాటను కొందరు రైతులు ఆక్రమించి బాట లేకుండా చేశారని తాండవాసులు బుధవారం కేశంపేట డిప్యూటీ తాసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ బాటకు ఇరువైపులా ఉన్న రైతులు నక్ష బాటను అక్రమంగా ఆక్రమించి చదునుచేసి బాట లేకుండా చేశారని దీంతో తండా నుంచి ఇతర ప్రాంతాలకు వచ్చేందుకు విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెల్లకుంట చెందిన రైతులతో పాటు మరికొందరు బాటను ఆక్రమించడంతో రాకపోకలు నిలిచిపోయాయని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతస్థాయి అధికారులు స్పందించి నక్ష బాట సమస్యను పరిష్కరించి తాండావాసులకు న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం అధిక సంఖ్యలో తాండావాసులు పాల్గొన్నారు.



డిప్యూటీ తాసిల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న తండా వాసులు

ఉపాధి హామీ పనులను పరిశీలించిన కేంద్రబృందం

ఇంకుడు గుంట నిర్మాణం పనులను పరిశీలిస్తున్న అధికారులు

(2)పనుపు పంట పరిశీలిస్తున్న అధికారులు

మర్పల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త :

మర్పల్లిమండలంలో ఉపాధిభామీ పథకం ద్వారా భూగర్భ జలాలు పెంపొందించెందుకు నిర్మించిన ఇంకుడు గుంతలు, గతంలో నిర్మించిన చెక్ డ్యాములను డాక్టర్ విట్టల్ సీనియర్ సైంటిస్ట్ గ్రౌండ్ వాటర్ బోర్డు దక్షిణరీజియన్ జిల్లా అడిషనల్ డిఆర్డిఓ సత్తయ్య,తిమ్మాపూర్ గ్రామంలో నిర్మించనున్నా కమ్యూనిటి సోప్ పెట్టు పెద్దది,పనులను వారు పరిశీలించారు.గ్రామం నుండి వృధాగాపోయే మురుగునీటిని ఆమె చివరిలో ఇంకుడు గుంటను నిలపడంతో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు.కల్‌ఖోడ గ్రామ పరిధిలో 2014లో నిర్మించిన చెక్ డ్యాములను వారు పరిశీలించారు. భూగర్భజలాల పెరుగుదలకోసం రైతులను అడిగి తెలుసుకున్నారు.

ఈసమావేశంలో జిల్లా టెక్నికల్‌పర్సన్ సైదులు,ఎంపీడీఓ, శాంతమ్మ, టెక్నికల్ అసిస్టెంలు వెంకటేశం, భాస్కర్. పురుషోత్తం,ఎపీఓ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెంజర్ల అంగన్‌వాడీకి అవేక్ష డేకేఆర్ చేయూత

-పిల్లల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న స్వచ్ఛంద సంస్థ

కొత్తూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో అవేక్ష డేకేఆర్ సంస్థ ముందడుగు వేసింది. కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి సంస్థ ఆధ్వర్యంలో అవసరమైన మరమ్మతు పనులు చేపట్టారు. చిన్నారులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆడుతూ పాడుతూ విద్యను అభ్యసించేలా అంగన్‌వాడీ కేంద్రాలను ప్లేస్కూల్ తరహాలో తీర్చిదిద్దేందుకు తమ సంస్థ సహకరిస్తోందని సంస్థ చైర్మన్ రేవతి తెలిపారు.ఈ సందర్భంగా డీసీపీ శిరీష, అవేక్ష డేకేఆర్ సంస్థ చైర్మన్ రేవతిని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం రేవతి మాట్లాడుతూ.. చిన్నారుల మానసిక, శారీరక వికాసానికి అనుకూలంగా అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్దడం తమ సంస్థ లక్ష్యమన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలకు ఆట వస్తువులు, విద్యా సామగ్రి, ఇతర అవసరమైన వస్తువులను అందించినట్లు వెల్లడించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు మెరుగుపడితే చిన్నారుల్లో చదువుపై ఆసక్తి

మరమ్మతు పనులు చేపట్టేందుకు పరిశీలిస్తున్న సంస్థ చైర్మన్ రేవతి,సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ తదితరులు

మరింత పెరుగుతుందని, టీచర్లు కూడా మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పెంజర్ల అంగన్‌వాడీ కేంద్రాన్ని చిన్నారులకు ఆహ్లాదకరమైన, సురక్షితమైన విద్యా వాతావరణంగా తీర్చిదిద్దేందుకు తమవంతు సహకారం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జునరెడ్డి, సెక్రటరీ గౌస్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో చర్చిస్తున్న కాంగ్రెస్ నేతలు

మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై సమావేశం

పరిగి టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త: పరిగి మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు వార్డు కమిటీలు, బూత్ కమిటీలు మరియు పట్టణ కమిటీ నిర్మాణంపై విస్తృతంగా చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు.బుధవారం పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధార సింగ్ . సూచనలతో, పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో ఈ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పట్టణంలోని ప్రతి వార్డులో పార్టీని మరింత బలోపేతం చేయడం, వార్డు కమిటీలు, బూత్ కమిటీల ఏర్పాటు, అలాగే పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ నిర్మాణంపై విస్తృతంగా చర్చించారు.ప్రతి వార్డులో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడంతో పాటు, ప్రతి బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో చైర్మన్ పార్థసారథి పంతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురామ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, సీనియర్ నాయకులు కృష్ణ, పాలది శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, వైస్ చైర్మన్ కమల్, జిల్లా కార్యదర్శులు అక్బర్, రహీమ్ పటేల్, కౌన్సిలర్లు చంద్రయ్య, అయ్యుబ్, అఖిల శ్రీనివాస్, ఏజాజ్, గానమోని శ్రీనివాస్, యూసుఫ్, కుడుముల యాదయ్య, ఫిరంగి వెంకటరామిరెడ్డి, రవికాంత్ రెడ్డి, టౌర్యా నాయక్, బాలు, అఖిల్, మాణిక్యం, గౌతమ్, ఖలీల్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రజిత రెడ్డి, కావలి లక్ష్మి, శశికళ, సరిత,తదితరులు పాల్గొన్నారు.అలాగే మహిళా కాంగ్రెస్ నాయకులు, యువ నాయకులు, తీలీతిలు, వార్డు స్థాయి నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పార్టీ అధిష్ఠానం సూచనల మేరకు పరిగి మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసి, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి

బిఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ లక్ష్మారెడ్డి

మేడ్చల్, ఆగస్టు 19, ప్రభాతవార్త : మయూర కంపనీ కార్మికుల డిమాండ్లను వెంటనే యాజమాన్యం నెరవేర్చాలని బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. మేడ్చల్ మండల పరిధి గుండ్లపోచంపల్లిలో గల మయూర కంపనీలో కార్మికులు చేపడుతున్న సమ్మెకు లక్ష్మారెడ్డి మద్దతు పలికి కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం నెరవేర్చాలని, కార్మికులకు వేతనాలు పెంచాలని, ఇన్సెంటీవ్ చెల్లించాలన్నారు. అంతే కాకుండా కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకుని, వారికి ఉద్యోగ బద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విదుల నుండి తొలగించిన కార్మికుడిని వెంటనే విదుల్లో చేర్చుకుని, కార్మికులతో సానుకూలంగా చర్చించి తగిన న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కనీన వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాణయ, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

చోరీకి పాల్పడ్డ గుర్తు తెలియని వ్యక్తులు

జిల్లెడుచౌదరిగూడ, ఆగస్టు 19,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గాలిగూడ గ్రామానికి చెందిన జంబుల నర్సింహులు ఈ నెల 17వ తేదిన ఇంటికి తాళంవేసి పక్క గ్రామమైన పెద్దఎల్కిచర్ల గ్రామానికి సంతకు వెళ్ళాడు. తిరిగి రాత్రి దాదాపు 7గంటలకు వచ్చి చూస్తే ఇంటి తాళం విరగొట్టి ఉండడాన్ని గమనించాడు. ఇంట్లోకి వెళ్లి చూడగ ఇంట్లో పెట్టెలు దొంగలించబడ్డాయని తెలిపారు. పెట్టెలో 6తులాల బంగారం, నూ.50వేలు, ఒక మోబైల్ ఫోనులను దొంగల అపహరించినట్లు పెర్కొన్నారు. నర్సింహులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇంద్రానగర్ గ్రామాన్ని సందర్శించిన ఎంపిడిఓ

కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ పుష్పలత

జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 19,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గ్రామాన్ని బుదవారం ఎంపిడిఓ పుష్పలత సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆమే పర్యటించారు. గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండ ఉండేందుకు ఏర్పాటు చేస్తున్న ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఇంటివద్ద ప్రతి ఒక్కరు ఇంకుడుగుంత ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇంకుడుగుంత తీసుకునేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. అనంతరం వివిజిరామ్‌జి కూలీలతో మాట్లాడారు. గ్రామంలో నాటుతున్న మొక్కలను జాగ్రత్తగ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ రాషోద్దిన్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

ఆమనగల్లు, ఆగస్టు19, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలో బుధవారం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వేడుకల సంధర్భంగా పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు కాడిగె సత్యం అధ్యక్షతన జరిగిన వేడుకల్లో పట్టణంతోపాటు ఇతర ప్రాంతాల ఫోటోగ్రాఫర్స్ అధిక సంఖ్యలో హాజరైనారు. ఈసందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగునే చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకుని నివాళులు అర్పించారు. తెలంగాణ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రూపొందించిన ప్రత్యేక పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈమేరకు పలుచోట్ల మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు అధ్యక్షుడు సత్యం మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ ఎంతో కళాత్మకమైన వృత్తి అని కొనియాడారు. మధురస్మృతులను చరిత్రలో నిలపడమే కాకుండా భావితరాలకు సాక్షంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ ప్రతినిధులు గౌరవ సభ్యులు ఎంఏ పాష, ప్రధాన కార్యదర్శి జావీద్, కోశాధికారి ఎం వెంకటేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు శ్రీశైలంయాదవ్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు అలీమ్, ఫరీద్, వెంకటేష్, బిక్కు, రఫీ, నాజర్, గణేష్, జబ్బార్, కాలె శివ, ఎం మహేష్, పి శేఖర్, కలీం, వస్పుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రాన్ని అందజేస్తున్న పి.మహిపాల్‌రెడ్డి

కాంగ్రెస్‌లో కష్టపడితేనే సముచితస్థానం

...మండలపార్టీ అధ్యక్షులు పి.మహిపాల్‌రెడ్డి

పెద్దేముల్, ఆగస్టు 19, ప్రభాతవార్త: కాంగ్రెస్‌పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచితస్థానం లభిస్తుందని మండల పార్టీ అధ్యక్షులు పి.మహిపాల్‌రెడ్డిఅన్నారు. బుధవారం పెద్దేముల్ మండలంలోని బాయిమీదితాండా -చవాన్ విఠల్, ఊరెంటితాండా -రాథోడ్ కుమార్, అడ్కిచెర్ల - రాథోడ్ రమేష్, పాషపూర్- హీరాలాల్, జైరాంతాండా (ఓ)-యం.సునిల్‌కుమార్, ఓంలానాయ్‌తాండా -చవాన్ బన్సిలాల్) గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటిలను నియమించారు. ఈ సందర్భంగా పి.మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం పనిచేసే కార్యకర్తల సేవలను నాయకత్వం గుర్తిస్తుందని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను, ప్రజాసంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే, పార్టీ బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నారాయన్‌గౌడ్, జిల్లా కార్యదర్శి నసీర్, బాబుసింగ్, ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, సీనియర్ నాయకులు యండి.రియాజ్, ప్రవీన్‌కుమార్, కొండపురం గోపాల్, ఉప్పరి మల్లేశం, శంకర్ నాయక్, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్ సాబేర్, నర్సిములు, జగన్, సుమిత్ర రాథోడ్, వెంకట్‌రెడ్డి, శివరాం, రాంశెట్టి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూతనిస్తాం

ప్రాధమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్లు,బిస్కెట్లు పంపిణీ చేస్తున్న అధ్యక్షులు పాన్న నర్సింగ్‌రావు

కీసర,ఆగస్టు19,ప్రభాతవార్త: విద్యార్థులకు తమ వంతుగా భవిష్యత్తులో చేయూతనిస్తామని కీసర మండల రామలింగేశ్వర ఫోటో మారియు వీడియో అసోసియేషన్ అధ్యక్షులు పొన్న నర్సింగ్‌రావు అన్నారు.బుదవారం ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ ఆద్వర్యంలో ఫోటో గ్రఫీ కర్త (లూయస్ జక్వాస్ మండే డాగ్యూరే) 187 జయంతి సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రాధమిక పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లు,పండ్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అవుసుల శ్రీనివాస్,గన్నేర్ల మధుసూధన్,ఉపాధ్యక్షులు లక్ష్మణ్,,సలహదారులు శేఖర్,మహేష్,సంయుక్త కార్యదర్శులు నరేష్, నర్సింహ్మారెడ్డి,కిరణ్,అష్జల్ పాషా,కిషోర్,మహిపాల్,కిరణ్,హరీష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య, మెరుగైన సదుపాయాలు

ఘట్‌కేసర్, ఆగష్టు 19, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడానికి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేస